


బుధవారం 12 ఆగస్టు 2026 పేజీలు : 8

# అటవీ హక్కుల లబ్ధిదారులకు ప్రభుత్వం పూర్తి అండ




అటవీ హక్కుల పత్రాలు పొందిన గిరిజనులు, ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల సమస్యల పరిష్కారంతో పాటు వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.

## సింగరేణి లాభాల కోసం...

# కార్మికుల ఎదురు చూపులు



స్పష్టత ఇవ్వడం సంఘాల బాధ్యతే.. లాభాల వాటా ఎప్పుడో చెప్పాల్సిందే

2025--26 ఆర్థిక సంవత్సరం ముగిసి ఐదు నెలలు.. లాభాల ప్రకటనపై వీడని ఉత్కంఠ

రూ.4 వేల కోట్ల వరకు లాభాలు ఉండొచ్చన్న అంచనాలు.. 40 శాతం వాటా కోసం కార్మికుల పట్టు

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఈ నెల 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నందున జిల్లాలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సోఫీనగర్ సమీపంలోని సాగర్ కన్వెన్షన్ లో 15వ తేదీన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని పేర్కొన్నారు.



# స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ--2026 ప్రక్రియలో భాగంగా పారదర్శకమైన, స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీ కరణ, పునర్వ్యవస్థీకరణ, మార్పులు చేర్పులపై మంగళవారం సమీక్ష సమావేశంను నిర్వహించారు.



# సింగరేణి లాభాల కోసం... కార్మికుల ఎదురు చూపులు....

**స్పష్టత ఇవ్వడం సంఘాల బాధ్యతే.. లాభాల వాటా ఎప్పుడో చెప్పాల్సిందే**

**2025--26 ఆర్థిక సంవత్సరం ముగిసి ఐదు నెలలు.. లాభాల ప్రకటనపై వీడని ఉత్కంఠ**

**రూ.4 వేల కోట్ల వరకు లాభాలు ఉండొచ్చన్న అంచనాలు.. 40 శాతం వాటా కోసం కార్మికుల పట్టు**




**మంచిర్యాల, 11,ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్‌లో 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాల వాటా ప్రకటనపై కార్మికుల్లో ఉత్కంఠ నెలకొంది. ఆర్థిక సంవత్సరం ముగిసి ఇప్పటికే ఐదు నెలలు కావస్తున్నా సంస్థకు వచ్చిన లాభాలు ఎంత? కార్మికులకు లాభాల వాటాగా ఎంత శాతం, ఎంత మొత్తం చెల్లించనున్నారు? అనే అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం నుంచి ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన రాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. గతంలో లాభాల ప్రకటన అనంతరం కార్మికులకు వాటా చెల్లించే ప్రక్రియ కొనసాగుతుండగా, ఈసారి ఇంతవరకు స్పష్టత లేకపోవడంతో కోల్‌బెల్ట్ ప్రాంతంలోని గనులు, కార్మిక వాడల్లో ఇదే ప్రధాన చర్చగా మారింది.

**అసలు లాభాలు ఎన్ని వచ్చాయి..........?**

2025--26 ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి సుమారు రూ.4 వేల కోట్ల వరకు లాభాలు ఉండవచ్చన్న అంచనాలు కార్మిక వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే వాస్తవంగా సంస్థ సాధించిన నికర లాభాలు ఎంత అన్నది యాజమాన్యం అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. లాభాలపై స్పష్టమైన లెక్కలు బయటకు రాకపోవడంతో కార్మికులకు చెల్లించాల్సిన వాటాపైనా సందిగ్ధత నెలకొంది. ఆర్థిక సంవత్సరం ముగిసిన వెంటనే లెక్కల ప్రక్రియ పూర్తి చేసి లాభాలను వెల్లడించాల్సి ఉండగా, నెలలు గడుస్తున్నా ప్రకటన రాకపోవడంపై కార్మికులు ప్రశ్నిస్తున్నారు.

**58 మిలియన్ టన్నుల ఉత్పత్తి.. గతేడాదితో పోలిస్తే తగ్గుదల................**

2025--26 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సుమారు 58 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు అందుబాటులో ఉన్న వివరాలు సూచిస్తున్నాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో సుమారు 61 మిలియన్ టన్నుల ఉత్పత్తి నమోదైంది. అంటే గతేడాదితో పోలిస్తే ఉత్పత్తిలో తగ్గుదల కనిపించింది. మరోవైపు సంస్థకు వచ్చిన ఆదాయం, బొగ్గు విక్రయాలు, వ్యయాలు, విద్యుత్ రంగానికి సరఫరాలు, ఇతర ఆర్థిక లావాదేవీలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే వాస్తవ నికర లాభం ఎంత అన్నది తేలనుంది. అందుకే ఉత్పత్తి లక్ష్యం పూర్తికాలేదనే అంశాన్ని మాత్రమే ఆధారంగా చేసుకుని లాభాలు తగ్గాయని చెప్పలేమని కార్మిక వర్గాలు పేర్కొంటున్నాయి.

**40 శాతం లాభాల వాటా కోసం డిమాండ్.................**

సింగరేణి లాభాల్లో కార్మికులకు 40 శాతం వాటా ఇవ్వాలన్న డిమాండ్ ఇప్పటికే బలంగా వినిపిస్తోంది. సంస్థ అభివృద్ధిలో తమ శ్రమ, చెమట, ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులకు లాభాల్లో న్యాయమైన వాటా దక్కాల్సిందేనని కార్మిక సంఘాలు, ఉద్యోగులు కోరుతున్నారు. సంస్థ లాభాలు పెరిగినప్పుడు కార్మికుల వాటా కూడా అదే స్థాయిలో న్యాయబద్ధంగా ఉండాలని వారు అంటున్నారు. సింగరేణి చరిత్రలో సంస్థ లాభాలు, కార్మికులకు అందించిన లాభాల వాటా అంశం ప్రతి ఏడాది ప్రాధాన్యత సంతరించుకుంటోంది. సంస్థ ఆర్థికంగా బలపడుతున్న కొద్దీ లాభాల వాటా రూపంలో కార్మికులకు ప్రయోజనం కల్పించే విధానం కొనసాగుతూ వచ్చింది. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాలు, వాటా చెల్లింపులపై కూడా కార్మికుల్లో ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో 2025--26లో సంస్థ ఆర్థిక ఫలితాలు ఎలా ఉన్నాయి? గతంతో పోలిస్తే లాభాలు పెరిగాయా? తగ్గాయా? అనే అంశాలపై అధికారిక లెక్కలు బయటకు రావాల్సి ఉంది.

**సంఘాల మౌనంపై కార్మికుల్లో చర్చ..........**

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘంగా ఉన్న ఐఎన్‌టీయూసీ నాయకత్వం లాభాల వాటాపై ఇప్పటివరకు పెద్దగా బహిరంగంగా స్పందించకపోవడం పైనా కార్మికుల్లో చర్చ జరుగుతోంది. ప్రతి సంవత్సరం కార్మికుల సమస్యలపై స్పందించే సంఘాలు ఈసారి లాభాల ప్రకటన ఆలస్యంపై యాజమాన్యం, ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని పలువురు కార్మికులు అంటున్నారు. “లాభాలు ఎంత వచ్చాయో ప్రకటించాలి.. కార్మికులకు ఎంత వాటా ఇవ్వబోతున్నారో స్పష్టం చేయాలి.. ఆలస్యం ఎందుకు జరుగుతుందో చెప్పాలి” అని కార్మికులు కోరుతున్నారు. సంఘాల నాయకత్వం కూడా ఈ అంశంపై స్పష్టమైన వైఖరి ప్రకటించి కార్మికుల తరఫున ప్రభుత్వంపై, యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని వారు అభిప్రాయపడుతున్నారు.

**అసలు ప్రకటన ఎప్పుడు..............?**

ఆర్థిక సంవత్సరం ముగిసి ఐదు నెలలు గడుస్తున్నా లాభాల ప్రకటనపై స్పష్టత లేకపోవడంతో అసలు సింగరేణి లాభాలు ఎప్పుడు ప్రకటిస్తారు? కార్మికులకు ఎంత శాతం వాటా ఇస్తారు? 40 శాతం డిమాండ్‌పై ప్రభుత్వం, యాజమాన్యం ఎలా స్పందిస్తాయి? అన్న ప్రశ్నలు ఇప్పుడు సింగరేణి కార్మికులను వెంటాడుతున్నాయి. గతంలో సంస్థ లాభాలు, కార్మికుల వాటాపై వెంటనే నిర్ణయాలు వెలువడిన సందర్భాలను గుర్తు చేసుకుంటున్న కార్మికులు.. ఈసారి ఎందుకు జాప్యం జరుగుతోందో అర్థం కాక అయోమయంలో ఉన్నారు. లాభాలు ఎంత వచ్చినా వాస్తవ ఆర్థిక లెక్కలను కార్మికుల ముందు ఉంచి పారదర్శకంగా ప్రకటించాలి. కార్మికుల లాభాల వాటాపై ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తక్షణమే నిర్ణయం తీసుకోవడంతో పాటు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కూడా తమ వైఖరిని బహిరంగంగా వెల్లడించాలనే డిమాండ్ పెరుగుతోంది. దీంతో సింగరేణి లాభాల ప్రకటన కోసం కార్మికుల ఎదురు చూపులు కొనసాగుతుండగా.. స్పష్టత ఇవ్వడం సంఘాల బాధ్యతే అనే అభిప్రాయం కోల్‌బెల్ట్‌లో బలంగా వినిపిస్తోంది.

## ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి

**వరి సాగులో నీటి లభ్యతపై ముందుచూపు అవసరం: కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్, ఆగస్టు 11 ప్రజా జ్యోతి** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలతో జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో రైతులు వరి నాట్లు వేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఈ ఏడాదితో పాటు వచ్చే ఏడాది వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బోరుబావులు ఉన్న రైతులు సైతం వరి సాగుకు అవసరమైన నీరు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుందా అనే విషయాన్ని ముందుగానే పరిశీలించుకోవాలన్నారు. జిల్లాలో వర్షపాతం మెరుగ్గా ఉన్నప్పటికీ వరి సాగుకు సరిపడా నీరు అందకపోవచ్చని పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలపై అవగాహన కల్పిస్తున్నామని, తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకుని అధిక దిగుబడులు, లాభాలు పొందాలని కలెక్టర్ కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**కేంద్రీకృత వంటశాల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు**




**మంచిర్యాల, 11,ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డులో గల పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టిఫిన్, మధ్యాహ్న భోజనం అందించేందుకు హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్ (ఇస్కాన్ సంస్థ) ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న కేంద్రీకృత వంటశాల (సెంట్రలైజ్డ్ కిచెన్) నిర్మాణ పనులను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రీకృత వంటశాల నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత ప్రతినిధులు, అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందేలా వంటశాల నిర్మాణం, నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత విధానాల ప్రకారం పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, విద్యాభ్యాసంపై సానుకూల ప్రభావం ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల జిల్లా ఆర్ జి పి ఆర్ ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సెక్యూరిటీ ఉద్యోగాలకు ఎత్తు తగ్గింపు!

### కోల్ ఇండియా కీలక నిర్ణయం.. ఎస్సీసీఎల్‌కు చేరిన ఆఫీస్ మెమోరాండం

### జనరల్, ఓబీసీ పురుషులకు 5 అడుగుల 2 అంగుళాలు.. ఎస్సీ, ఎస్టీలకు 5 అడుగులు

**మంచిర్యాల, 11,ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌తో పాటు కోల్ ఇండియా, దాని అనుబంధ బొగ్గు సంస్థల్లో సెక్యూరిటీ సిబ్బంది నియామకాలకు సంబంధించి కీలక మార్పు చోటుచేసుకుంది. సెక్యూరిటీ సిబ్బంది కేడర్‌లో నియామకాలకు నిర్దేశించిన ఎత్తు ప్రమాణాలను కోల్ ఇండియా లిమిటెడ్ సవరించింది. దీంతో సింగరేణిలో సెక్యూరిటీ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థుల్లో కొత్త ఆశలు చిగురించాయి. కోల్ ఇండియా లిమిటెడ్ హెచ్‌ఆర్ అండ్ హెచ్‌ఆర్‌డీ విభాగం సీ/5బీ/జేబీసీసీఐ--11/ఎస్.సీ/36 నంబరుతో1008--2026న ఆఫీస్ మెమోరాండం జారీ చేసింది. 17--04--2026న జరిగిన జేబీసీసీఐ--11 ప్రామాణికరణ కమిటీ 7వ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ మార్పులు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2014 జూన్ 6న అమలు సూచన నంబర్--13 ద్వారా కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థల్లో భద్రతా సిబ్బంది కోసం కేడర్ పథకం అమల్లోకి వచ్చింది. ఆ పథకంలో నిర్దేశించిన ఎత్తు ప్రమాణాలను తాజాగా సవరించారు. కొత్త ప్రమాణాలు 10 ఆగస్టు 2026 నుంచి తక్షణమే అమల్లోకి వస్తాయని కోల్ ఇండియా స్పష్టం చేసింది. కొత్త ఎత్తు ప్రమాణాల వివరాల ప్రకారం ,తాజా ఉత్తర్వుల ప్రకారం జనరల్, ఓబీసీ కేటగిరీ పురుష అభ్యర్థులకు కనీస ఎత్తు 5 అడుగుల 2 అంగుళాలు, మహిళా అభ్యర్థులకు 4 అడుగుల 10 అంగుళాలుగా నిర్ణయించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ కేటగిరీ పురుష అభ్యర్థులకు కనీస ఎత్తు 5 అడుగులు, మహిళా అభ్యర్థులకు 4 అడుగుల 8 అంగుళాలుగా సవరించారు. జనరల్/ ఓబీసీ: పురుషులు 5 అడుగుల 2 అంగుళాలు; మహిళలు 4 అడుగుల 10 అంగుళాలు. ఎస్సీ/ఎస్టీ: పురుషులు 5 అడుగులు; మహిళలు 4 అడుగుల 8 అంగుళాలు. ఎత్తు ప్రమాణాలను తగ్గిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం సెక్యూరిటీ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు కీలకంగా మారనుంది. ముఖ్యంగా గతంలో ఎత్తు ప్రమాణాల కారణంగా అర్హత సాధించలేకపోయిన అభ్యర్థులకు తాజా సవరణతో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉంది. కోల్ ఇండియా లిమిటెడ్ జారీ చేసిన ఆఫీస్ మెమోరాండం ప్రతిని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్--మేనేజింగ్ డైరెక్టర్‌కు, కొత్తగూడెం కాలనీ, ఖమ్మం జిల్లా, తెలంగాణ చిరునామాకు కూడా పంపించారు. దీంతో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది నియామకాల్లో నూ తాజా ఎత్తు ప్రమాణాలు అమలయ్యే అవకాశంపై అభ్యర్థుల్లో ఆసక్తి నెలకొంది. అలాగే కోల్ ఇండియా డైరెక్టర్లు--హెచ్‌ఆర్, ఫైనాన్స్, మార్కెటింగ్, టెక్నికల్, బిజినెస్ డెవలప్‌మెంట్ విభాగాలతో పాటు ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్, సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, వెస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, నార్తర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, సీఎంపీడీఐఎల్ సీఎండీలు, అన్ని అనుబంధ సంస్థల డైరెక్టర్లు--హెచ్‌ఆర్‌లకు ఉత్తర్వుల ప్రతులు పంపించారు. కోల్ ఇండియా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడానికి ఐటీ విభాగానికి కూడా సమాచారం అందించారు. మిగిలిన నిబంధనలు యథాతథం గా ఉంచారు. భద్రతా సిబ్బంది కేడర్ పథకంలో ఎత్తు ప్రమాణాలను మాత్రమే సవరించినట్లు కోల్ ఇండియా స్పష్టం చేసింది. 06--06--2014న అమలు సూచన నంబర్--13 ద్వారా జారీ చేసిన పథకంలో పేర్కొన్న, అనంతరం వివిధ ఉత్తర్వులు, సూచనల ద్వారా ఎప్పటికప్పుడు సవరించిన ఇతర అన్ని నిబంధనలు, అర్హతలు, షరతులు యథాతథంగా కొనసాగుతాయని పేర్కొంది. సమర్థ అధికారి ఆమోదంతో ఈ ఆఫీస్ మెమోరాండం జారీ చేసినట్లు జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్)/(ఎంపీ అండ్ ఐఆర్) దుర్గా ప్రసాద్ సమల్ సంతకంతో వెలువడిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో అభ్యర్థుల్లో పెరిగిన ఆసక్తి పెరిగింది . కోల్ ఇండియా తాజా నిర్ణయం వెలువడటంతో సింగరేణిలో సెక్యూరిటీ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థుల్లో ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా పురుష అభ్యర్థులకు జనరల్, ఓబీసీ కేటగిరీలో 5 అడుగుల 2 అంగుళాలు, ఎస్సీ, ఎస్టీ కేటగిరీలో 5 అడుగులకు ఎత్తు ప్రమాణాలను పరిమితం చేయడం, మహిళా అభ్యర్థులకు మరింత తక్కువ ఎత్తును నిర్దేశించడం వల్ల గతంలో ఎత్తు కారణంగా అవకాశాలు కోల్పోయిన వారికి వెసులుబాటు కలిగే పరిస్థితి ఏర్పడింది. సింగరేణి చైర్మన్--మేనేజింగ్ డైరెక్టర్‌కు కూడా ఈ ఉత్తర్వుల ప్రతిని పంపిన నేపథ్యంలో సింగరేణిలో సెక్యూరిటీ నియామకాలకు సంబంధించి ఈ సవరించి న ప్రమాణాలను ఎస్సీసీఎల్ ఎలా అమలు చేస్తుందనే దానిపై అధికారిక ప్రకటన కోసం అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. కోల్ ఇండియా ఉత్తర్వులు 10 ఆగస్టు 2026 నుంచే తక్షణ అమలుకు వచ్చినప్పటికీ, సింగరేణి నియామక ప్రక్రియకు సంబంధించి ఎస్సీసీఎల్ అధికారిక నోటిఫికేషన్ వెలువడిన తర్వాత అర్హతలపై పూర్తి స్పష్టత రానుంది.




# కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని పాదయాత్ర

**రామకృష్ణాపూర్, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ వాంకిడి మండలానికి చెందిన కేసీఆర్ అభిమానులు జాడి తిరుపతి, దుర్గం శంకర్ చేపట్టిన పాదయాత్ర మంచిర్యాలకు చేరుకుంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుమల్ వాసు, జిలకర మహేష్, నస్పూర్ శివ, పోగుల మల్లయ్య, అలుగుల సత్తయ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




## చేయూత పెన్షన్ పథకం పేద కుటుంబాలకు అండగా నిలుస్తుంది. సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్



**జన్నారం,ఆగస్ట్11(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేయూత పెన్షన్ పథకం పేద కుటుంబాలకు అండగా నిలుస్తుందని పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ అన్నారు.మంగళవారం రోజున పొనకల్ గ్రామపంచాయతీ లో ఏర్పాటుచేసిన చేయూత పెన్షన్ దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షన్ దరఖాస్తు స్వీకరణలో ఏదైనా సమస్య వస్తే పొనకల్ గ్రామపంచాయతీలో సంప్రదించగలరని తెలిపారు. పెన్షన్ విషయంలో మధ్యవర్తులను నమ్మి మోసపోకూడదని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పెన్షన్ అందేలా చర్యలు చేపట్టిందని అన్నారు.పొనకల్ పంచాయతీ కార్యాలయంలో చేయూత పెన్షన్ల దరఖాస్తులు స్వీకరిస్తున్నారని కావున అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అప్పాల జలపతి, పంచాయతీ కార్యదర్శి రేగొండ రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్, వార్డు సభ్యులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## 15 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మూడు నెలలకు సరిపడా బియ్యం పంపిణీ..

అక్రమ తరలింపుపై నిఘా



**ఆసిఫాబాద్, ఆగస్టు 11 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ లబ్ధిదారులకు అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 15 నుంచి ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. మండల, గ్రామ స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా రేషన్ లబ్ధిదారులకు ఇప్పటికే మూడు నెలలకు సరిపడా బియ్యం పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ తరలింపును అరికట్టేందుకు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎక్కడైనా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను అధికారులు సమన్వయంతో నిర్వహించి లబ్ధిదారులకు సకాలంలో కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

సిపిఐ కార్యవర్గ సభ్యులు ఖలిందర్ అలీ ఖాన్

**జన్నారం,ఆగస్ట్11(ప్రజాజ్యోతి)** విద్య, వైద్యం, ఉపాధి వంటి ప్రజల ప్రాథమిక హక్కులను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతుందని, కేంద్ర ప్రభుత్వ ప్రజా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 1న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పోరు యాత్రలో సిపిఐ కార్యవర్గ సభ్యులు కలిందర్ అలీ ఖాన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలో సామాన్య ప్రజలు ధరల భారంతో అల్లాడుతుంటే, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అప్పుల ఊబిలో కూరుకుపోతుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం కార్పొరేట్ సంస్థలకు కోట్ల రూపాయల రాయితీలు, మినహాయింపులు ఇస్తోందని మండిపడ్డారు. విద్యను వ్యాపారంగా, వైద్యాన్ని దోపిడీగా, ఉపాధిని దూరమైన కలగా మార్చే విధానాలను ప్రజలు సహించబోరని హెచ్చరించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడం, కార్మిక హక్కులను హరించడం, రైతుల ప్రయోజనాలను పట్టించుకోకపోవడం ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనమన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సిన దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ కుబేరుల చేతుల్లో పెడుతూ, సామాన్యులపై భారాలు మోపడం ఎంతమాత్రం



సమర్థనీయం కాదన్నారు. "ప్రజల సొమ్ము ప్రజలకే కార్పొరేట్లకు కాదు" అనే నినాదంతో ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి కేంద్ర ప్రభుత్వంపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో ప్రజల గళాన్ని వినిపించేందుకు సెప్టెంబర్ 1 చలో ఢిల్లీ కార్యక్రమానికి కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల దాసు జిల్లా కార్యవర్గ సభ్యులు,ఖలీందర్ అలీ ఖాన్,దాసరి తిరుపతి,జోగుల మల్లయ్య,కొట్టే కిషన్ రావు, మేదరి దేవవరం,కేతిరెడ్డి రమణ రెడ్డి,దేవి పోచన్న, మహేందర్ రెడ్డి,రాజేశం,రమేష్‌లు పాల్గొన్నారు.

## స్థానిక యువతకు ఉచిత పోలీస్ కోచింగ్ అందించాలి




**రామకృష్ణాపూర్, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ నేపథ్యంలో స్థానిక నిరుద్యోగ యువతకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉచిత కానిస్టేబుల్ కోచింగ్ ఏర్పాటు చేయాలని ప్రజా జాగృతి సమితి అధ్యక్షుడు రాజలింగు మోతె కోరారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ చైర్పర్సన్ గోడిసేలా సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. రాత పరీక్షలతో పాటు ఫిజికల్ ట్రైనింగ్, స్టడీ మెటీరియల్, మాక్ టెస్టులు ఉచితంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేల్పుల వెంకటస్వామి, రామిళ్ల మల్లేష్, ఎట్టం లచ్చయ్య పాల్గొన్నారు.

## సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పనకు తగిన సమాచారం అందించాలి

కలెక్టర్ భవేశ్ మిశ్రా






**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 11 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పనకు శాఖల వారిగా సంబంధిత సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం జిల్లా సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పనకు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని జనాభా, అక్షరాస్యత, భౌగోళిక పరిస్థితులు, విద్య, వైద్యం, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, వివిధ ప్రభుత్వ శాఖల వారీగా లభ్యమయ్యే సమాచారాన్ని అత్యంత ఖచ్చితత్వంతో సేకరించాలని చెప్పారు. భవిష్యత్తులో జిల్లా సమగ్ర అభివృద్ధికి, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు, భౌగోళిక, సంస్కృతిక అంశాల్లో అభివృద్ధికి ఈ సెన్సస్ హ్యాండ్ బుక్ ప్రామాణికంగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రణాళిక, రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్య, వైద్యారోగ్య, తదితర శాఖల అధికారులు సమన్వయంతో నిర్ణీత గడువులోగా నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. వివరాల సేకరణలో ఎలాంటి తప్పులకు తావు ఉండకూడదు అన్నారు. సేకరించిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పునఃపరిశీలించిన తర్వాతే నివేదికలో పొందుపరచాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సిపిఓ గంగారెడ్డి, ఆర్డీవో దేవీదాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి



మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 11,ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ--2026 ప్రక్రియలో భాగంగా పారదర్శకమైన, స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ, మార్పులు చేర్పులపై మంగళవారం సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అక్టోబర్ 1, 2026ను అర్హత తేదీగా నిర్ణయించి చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ--2026 ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెన్నూర్ (ఎస్సీ), బెల్లంపల్లి (ఎస్సీ), మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాల మార్పులు, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పు తదితర అంశాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. జిల్లాలో ప్రస్తుతం 747 పోలింగ్ కేంద్రాలు ఉండగా, వాటికి అదనంగా 18 కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం, 22 పోలింగ్ కేంద్రాల స్థానాలను మార్చడం, ఒక పోలింగ్ కేంద్రం పేరును మార్చడం ప్రతిపాదించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మార్పులు అమల్లోకి వస్తే జిల్లాలో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 765కు చేరుతుందని



పేర్కొన్నారు. చెన్నూర్ నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న 230 పోలింగ్ కేంద్రాలు 235కు, బెల్లంపల్లి నియోజకవర్గంలో 227 నుంచి 231కు, మంచిర్యాల నియోజకవర్గంలో 290 నుంచి 299కు పెరగనున్నాయని తెలిపారు. ఎన్నికల సంఘం సవరించిన కార్యాచరణ ప్రకారం ఆగస్టు 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఓటర్ల జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ అక్టోబర్ 15 వరకు కొనసాగుతుందని, అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏవైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే నిర్ణీత గడువులోగా సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు పారదర్శకంగా ఎన్‌సీడబ్ల్యూఏ క్వార్టర్స్ కౌన్సెలింగ్

**409 ఖాళీ క్వార్టర్లకు 155 మంది దరఖాస్తు.. 51 మంది ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు**

**మంచిర్యాల, 11,ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగుల క్వార్టర్ల కౌన్సెలింగ్ ప్రక్రియను మంగళవారం పారదర్శకంగా నిర్వహించారు. నస్పూర్, గోదావరి కాలనీ, ఆర్కే-6 కాలనీ, టీచర్స్ కాలనీ, సీసీసీ టౌన్‌షిప్, కృష్ణకాలనీ, శ్రీరాంపూర్ కాలనీ, ఆర్కే-8 కాలనీలలో ఖాళీగా ఉన్న మొత్తం 409 క్వార్టర్లకు ఈ కౌన్సెలింగ్ నిర్వహించారు. శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలోని సీఈఆర్ క్లబ్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగింది. మొత్తం 155 మంది ఉద్యోగులు క్వార్టర్ల కోసం దరఖాస్తు చేసుకోగా, వారిలో 51 మంది ఉద్యోగులు తమకు నచ్చిన క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. ఉద్యోగుల సీనియారిటీని ప్రాతిపదికగా తీసుకుని క్వార్టర్ల ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. ఎస్ఓటూ జీఎం కృష్ణ ప్రసాద్, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్



కుమార్, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, సీనియర్ పీఓ ప్రశాంత్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్‌ల ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా సీనియారిటీ ఆధారంగా ఉద్యోగులకు తమకు నచ్చిన క్వార్టర్లను ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తూ కౌన్సెలింగ్‌ను అత్యంత పారదర్శకంగా నిర్వహించారు.

# ఐక్యమత్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం

**పెంబి మండలంలోని పోచంపల్లిలో 30 లక్షలతో వ్యవసాయ గోదం నిర్మాణానికి భూమి పూజ చేసిన పటేల్ వెల్లడి**

**ఖానాపూర్ ఆగస్టు 11 (ప్రజా జ్యోతి )** ప్రజలంతా మమేకమై ఐకమత్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు పెంబి మండలం పోచంపల్లి గ్రామంలో 30 లక్షలతో వ్యవసాయ గోదాం నిర్మాణానికి భూమి మంగళవారం పూజ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గ్రామ ప్రజల సమస్యలుఅడిగి తెలుసుకున్నారు స్థానిక అధికారులను సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు,పోచంపల్లి వాయపేట్ అంకెన చుట్టూ పక్కల గ్రామాలకు ఎదురవుతున్న రోడ్డు సమస్యను అన్ని గ్రామాల ప్రజల ఐక్యతతోనే సాధ్యం అని,వారం రోజుల లోపల బ్రిడ్జి నిర్మాణానికి 20 లక్షల మంజూరి ఇస్తాం అని హామీ ఇచ్చారు,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాంఅన్నారు అలాగే సెల్ టవర్ ఏర్పాటుకు అధికారుల ద్వారా నివేదికలు తీసుకొని చుట్టు పక్కల గ్రామాలకు నెట్వర్క్ వచ్చేలా సెంటర్ పాయింట్ లో ఏర్పాటు



చేస్తాం అని,అవసరమైన ల్యాండ్ గ్రామస్తులు,అధికారులతో కలిసి సేకరించాలని సూచించారు.గ్రామస్తులు ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పెంబి మండల వివిధ శాఖల అధికారులు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన...కౌన్సిల్ ఎన్నికలు

**అదిలాబాద్ టౌన్, ఆగస్టు 11, (ప్రజా జ్యోతి)** తలమడుగు మండలం ఝరి-పూనగూడ ప్రభుత్వ ఆశ్రమ బాలుర పాఠశాలలో మంగళవారం విద్యార్థి కౌన్సిల్ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరిత మైన వాతావరణంలో, ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగాయి. విద్యార్థుల కు చిన్నతనం నుంచే ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. సాధారణ ఎన్నికలను తలపించేలా పాఠశాల



ఉపాధ్యాయులకు ముందస్తుగా డ్యూటీలను కేటాయించారు పీఓ , ఏపీఓ ఓపీఓ , బూత్ ఇన్‌ఛార్జ్, పోలింగ్ ఏజెంట్లు, మరియు పోలీస్ ఆఫీసర్లుగా ఉపాధ్యాయులు బాధ్యతలు స్వీకరించి, క్రమశిక్షణతో కూడిన ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా లైన్లలో నిలబడి తమ ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఓటు వేశారు. ఈ హోరాహోరీ ఎన్నికల్లో పాఠశాల క్యాప్టెన్‌గా 10వ తరగతి విద్యార్థి ఎస్. లచ్చు, వైస్ క్యాప్టెన్‌గా 9వ తరగతి విద్యార్థి టి. అర్జున్ ఘన విజయం సాధించి, ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియను పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు సాంబన్న పర్యవేక్షించగా, ఎలక్షన్ బూత్ ఇన్‌ఛార్జ్‌గా ఫిజికల్ డైరెక్టర్ రాథోడ్ శ్రీనివాస్ వ్యవహరించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు సుంగు తో పాటు ఉపాధ్యాయులు బోజ్జారెడ్డి, పోతన్న ధరమ్ సింగ్, గంగయ్య, ప్రభాకర్, సలీం, వార్డెన్ రాము, ఏఎన్ఎం సీతా బాయి తదితరులు పాల్గొని ఎన్నికలను విజయవంతం చేశారు.

## 92 93 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రుని కుటుంబానికి 30వేల ఆర్థిక సాయం



**ఖానాపూర్ ఆగస్టు 11 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ లో 1992 93 ఎస్ఎస్సి పదవ తరగతికి చెందిన బ్యాచ్ మిత్రమండలి తోటి మిత్ర కుటుంబానికి 30 వేల రూపాయల నగదు మంగళవారం అందజేశారు పూర్వ విద్యార్థి మిత్రుడు కొరండ్ల రాజన్న ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన కూతురు విద్య అభ్యాసం నిమిత్తం పూర్వ విద్యార్థి మిత్ర బృందం 30వేలు జమచేసి మృతుని భార్యకు అందజేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి ప్రస్తుత రెండవ వార్డ్ కౌన్సిలర్ తాళ్లపల్లి రాజా గంగన్న మాదాసు నాగరాజు వైద్య శాఖకు చెందిన గంగమని తదితరులు పాల్గొని డబ్బును నగదు అందజేశారు తోటి మిత్ర కుటుంబానికి సహకా రం అందించిన వాళ్లకు మృతునికుటుంబం కృతజ్ఞతలు తెలిపింది

## నేరడిగొండ జెడ్పీఎస్ఎస్ లో బోనాల వేడుకలు





**నేరడిగొండ, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోనాల పండుగ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి.పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణతో, భక్తిశ్రద్ధలతో బోనాలను శిరస్సుపై ఎత్తుకుని ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా పోతురాజుల వేషధారణలతో విద్యార్థులు చేసిన నృత్యాలు, ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రాంగణమంతా భక్తిపారవశ్యం, పండుగ ఉత్సాహంతో మార్మోగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (హెచ్ఎం) లావుడ్య పద్మ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యత నేటి తరం విద్యార్థులపైనే ఉందని పేర్కొన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచే మన ఆచార వ్యవహారాలపై అవగాహన, భక్తిభావం పెంపొందించేందుకే పాఠశాలలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది మరియు విద్యార్థినులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 11 ,( ప్రజాజ్యోతి ). నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను పరిశీలించారు. చేశారు. సీసీ కెమెరాల పనితీరు చూశారు. అగ్నిమాపక వ్యవస్థ పనితీరు తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణతో మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అగ్నిమాపక అధికారి శివాజీ, తహసిల్దార్ రాజు, అధికారులు స్వాతి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్



మంచిర్యాల, 11,ఆగస్టు (ప్రజాజ్యోతి):స్వాతంత్ర్యం సిద్ధించి 80వ సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలో ఈనెల 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల అధికారులతో ఏర్పాట్లపై చర్చించారు. ఏఏ పనులు ఎవరు నిర్వహించాలి, ఎలా నిర్వహించాలో సూచనలు చేశారు. వేడుకల్లో ప్రకాశం జెండా వందనం, ఉత్తమ ఉద్యోగులు, ప్రతిభావంతులైన విద్యార్థుల సత్కారం, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కృష్ణ ప్రసాద్, ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, ఏపీఎం (జనరల్) ఆనంద్ కుమార్, డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, ఐకే ఏజీ పీఎం ఏవీ రెడ్డి, ఆర్కే గ్రూప్ ఏజంట్ శ్రీధర్, డీజీఎం (అండ్ఈ) రాజన్న, డీజీఎం (ఫారెస్ట్ ) హరినారాయణ , డీజీఎం (వర్క్‌షాప్) కృష్ణారెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాక్కారెడ్డి,డివై పి.ఎం .క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

### అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల, 11,ఆగస్టు (ప్రజాజ్యోతి): జిల్లాలో ఈ నెల 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డీసీపీ ఎ. భాస్కర్, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములుతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 15న సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, ప్రశంసా పత్రాల గ్రహీతలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గౌరవ వందనం, మంచిర్యాల, నస్పూర్ మండలాల తహసీల్దార్ల సంయుక్త ఆధ్వర్యంలో కుర్చీలు, ఇతర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథి సందేశం, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పతాక ఆవిష్కరణ, ప్రశంసా పత్రాల పంపిణీ, వేదిక అలంకరణ, పుష్పగుచ్ఛాలు, వేదిక నిర్మాణం, టెంట్, కుర్చీలు, సౌండ్ సిస్టమ్, మైక్ తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రముఖులను ఆహ్వానించడంతో పాటు నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర సేవలు, అగ్నిమాపక, వైద్య సేవలకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని, తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



### కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 11 ,( ప్రజాజ్యోతి ). నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఈ నెల 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నందున జిల్లాలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సోఫీనగర్ సమీపంలోని సాగర్ కన్వెన్షన్ లో 15వ తేదీన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని పేర్కొన్నారు. కొంతమంది లబ్ధిదారులను కార్యక్రమానికి ఆహ్వానించాలని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, సరైన లైటింగ్, సౌండ్ సిస్టం ఉండేలా చూడాలన్నారు. ఎల్ఈడి తెరను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమానికి హాజరైన వారికి ఎప్పటికప్పుడు త్రాగునీరు అందిస్తూ ఉండాలన్నారు. సంబంధిత శాఖల అధికారులంతా సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, ఆర్డీఓ దేవిదాస్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి ముందు ఆలోచించండి.. మోసపోతే 1930 కు కాల్ చేయండి...





## రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ నేరాలపై అవగాహన

**మంచిర్యాల, 11,ఆగస్టు (ప్రజాజ్యోతి):**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సురక్షా కా తిరంగా సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ వైపు" కార్యక్రమంలో భాగంగా ఎన్‌టీపీసీ జ్యోతిక భవన్‌లో రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లు మాట్లాడుతూ,సోషల్ మీడియా,వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా వచ్చే అధిక లాభాల పెట్టుబడి ఆఫర్లను నమ్మి రిటైర్మెంట్ అనంతరం వచ్చిన డబ్బులను పెట్టుబడి పెట్టి మోసపోవద్దని సూచించారు.నకిలీ ట్రేడింగ్ యాప్‌లు, డిజిటల్ అరెస్ట్,కేవైసీ, పెన్షన్,పీఎఫ్, లాటరీలు, లోన్లు, ఉద్యోగాల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఇచ్చే పెట్టుబడి సూచనలను నమ్మవద్దని,అధిక లాభాల పేరుతో వెంటనే పెట్టుబడి పెట్టాలని ఒత్తిడి చేసే వారిని నమ్మరాదని తెలిపారు.సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగులతో సైబర్ నేరాల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు మారుతి, క్రాంతి,హెచ్‌డీఎఫ్‌సీ క్లస్టర్ హెడ్ జోన్ స్టీఫెన్,బ్యాంకు అధికారులు,సైబర్ క్రైమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ సాధన కోసం జరిగే పోరాటాన్ని అణచివేసే కుట్ర



**ఉద్యమాన్ని పక్కదారి ప ట్టిస్తే తీవ్ర పరిణామాలు**

**ఎంపి, ఎమ్మెల్యే లకు కమి షన్లపై ఉన్న ప్రేమ యువతకు ఉపాది పై లేదు**

**త్వరలో యువజన పోరు గర్జన మాజీ మంత్రి జోగు రామన్న**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 11,( ప్రజా జ్యోతి )** సీసీఐ పరిశ్రమ పునః ప్రారంభ ఉద్యమాన్ని పక్కదారి పట్టించే కుటిల ప్రయత్నాలను బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు మాను కోవాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కో వలసి వస్తుందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. కమిషన్లపై ఉన్న శ్రద్ధ యువత భవిష్యత్తుపై చూపకపోవడం బాధాకరమ న్నారు.ఆదిలాబాద్‌లో సీసీ ఐ పరిశ్రమ పునఃప్రారంభం కోసం సీసీఐ సాధన సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్నరిలే నిరాహార దీక్ష శిబి రంలో మూడో రోజు యాప ల్ గూడ గ్రామస్తులు పాల్గొ ని సంఘీభావం తెలిపారు. దీక్ష శిబిరాన్ని సందర్శించిన మాజీ మంత్రి జోగు రామన్న గ్రామస్తులను అభినందించారు. రైతు కుటుంబాలు సై తం సీసీఐ పునఃప్రారంభం కోసం దీక్షలో పాల్గొనడం అభినందనీయమన్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బుధవారం నిర్వహించనున్న విద్యార్థి యువజన పోరు గర్జన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలు పు నిచ్చారు. ఈ కార్యక్ర మం లో ప్రొఫెసర్ కాసిం పాల్గొం టారని, సుమారు 10 వేల మంది విద్యార్థులు, యువ త పాల్గొనేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీసీఐ పరిశ్రమ పునః ప్రారంభం కోసం విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో తర లిరావాలని కోరారు.రైతులు, రైతు కూలీలు, మేధావులు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు స్వచ్ఛందంగా యువజ న పోరు గర్జనలో పాల్గొని ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని జోగు రామన్న కోరారు.సీసీఐ సాధన సమితి కేంద్ర మంత్రిని కలిసిన సందర్భంగా పరిశ్రమను ఎట్టి పరిస్థి తుల్లోనైనా పునఃప్రారంభి స్తామని హామీ ఇచ్చారని జోగు రామన్న తెలిపారు. అయితే స్థానిక బీజేపీ ఎం పీ, ఎమ్మెల్యే కేంద్ర మంత్రి హామీలను పక్కనపెట్టి సీసీ ఐ పరిశ్రమపై వ్యంగ్యంగా మాట్లాడటం ద్వారా ఆది లాబాద్ యువత ఆశలపై నీళ్లు చల్లే ప్రయత్నం చేస్తు న్నారని విమర్శించారు.జిన్ జెడ్ ఉద్యమం తరహాలో యువతను ఏకం చేసి సీసీ ఐ పునఃప్రారంభం కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని జోగు రామన్న హెచ్చరించారు. ఎయిర్ పోర్టు ఏర్పాటుకు సంబంధించి న జీవో పేరుతో సీసీఐ పరిశ్రమ అంశాన్ని తప్పుదోవ పట్టించాల్సిన అవసరం ఏమి టని ప్రశ్నించారు.సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభమైతే సుమారు 80 శాతం వరకు స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభించే అవ కాశం ఉందని తెలిసిన ప్ప టికీ, పరిశ్రమ ఏర్పాటుకు స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ముందుకు రాకపోవడం ఆ శ్చర్యంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.250 కోట్లు కేటాయిస్తే సీసీఐ పరిశ్ర పునఃప్రారంభానికి మార్గం సుగమమవు తుందని తెలిసినప్పటికీ యువత భ విష్యత్తుపై దృష్టి పెట్టకపోవ డం బాధాకరమన్నారు.కమి షన్లు వచ్చే ప్రాజెక్టులపై ఉన్న శ్రద్ధ ఆదిలాబాద్ యువ త భవిష్యత్తుపై ఎందుకు చూపడం లేదని జోగు రామన్న ప్రశ్నించారు. సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభం కోసం విద్యార్థులు, యువతతో కలిసి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో మల్లేష్, నారాయ ణ, ఆలాల్ అజయ్, సలీం, కొంద రమేష్, బొర్రన్న, అన్న మొల్ల కిరణ్, బుట్టి శివ, దాసరి రమేష్, గంద్రత్ రమేష్, చిన్నాన్న, బిళ్ళ రాజ్, బు మయ్యా, కాంతారావు, గంగారాం, ఎస్ కె. సఫి, అగ్గి మాళ్ళ రాజేశ్వర్, నర్సింగ్, సింగారపు రామన్న, బుమ న్నా, రాంరెడ్డి, రాజలింగు, ప్రభాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్లను సద్వినియోగ పరుచుకోవాలి.

**-డిసిసి ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి భీంరావు పాటిల్.**



**సోనాల ఆగస్టు 11( ప్రజాజ్యోతి):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక భద్రత కల్పించేందుకు ఆసరా పెన్షన్లు అమలు సందర్భంగా, డిసిసి ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి భీంరావు పాటిల్ మాట్లాడుతూ.. దాదాపు 2022 నుండి 2023 సంవత్సరం నుండి కొత్త అసరా పెన్షన్లు బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఇవ్వకపోవడం వల్లనే తెలంగాణ వ్యాప్తంగా 14 లక్షల్లో పెన్షన్లు పెండింగ్లో ఉండడం వల్లనే, పేద ప్రజలు పెన్షన్ల కోసం ఎదురు చూసే పరిస్థితి నెలకొందని. ఎప్పటికప్పుడు పెన్షన్లు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని. గత ప్రభుత్వాల తప్పిదాల వల్లనే పేదలకు ఆసరా పెన్షన్లు అందలేదన్నారు. దీని ద్వారా ఆర్థిక భారంతో పాటు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత, వితంతువులు, ఎంతగానో ఇబ్బందులు పడ్డారని, కానీ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప ఆలోచనతో ప్రతి పేద బిడ్డకి ఆసరా పెన్షన్లను ఇవ్వాలని పేద మరియు మధ్యతరగతి కుటుంబీకులు సద్వినియోగపరుచుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం పై ఆర్థిక భారం ఉన్నప్పటికిని పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సంబంధిత కార్యాలయాల్లో, లేదా మీ సేవలో అర్హులైన పెన్షన్ దారులు తమ అర్హత పత్రాలు సమర్పించాలని తెలిపారు.

## విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం**






**మంచిర్యాల, 11,ఆగస్టు (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ ఆధ్వర్యంలో ఐబీ చౌరస్తాలోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హస్నన్ మాట్లాడుతూ, అతివేగం నిర్లక్ష్యపు డ్రైవింగ్,డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం,ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచిస్తూ,డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం జరిమానాల నుంచి తప్పించు కోవడానికి మాత్రమే కాకుండా ప్రాణాలను కాపాడుకోవడానికి అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు,ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యసాధన వైపు అడుగులు వేయాలి



**సారంగాపూర్, ఆగస్టు 11: ప్రజా జ్యోతి** సారంగాపూర్ మండలం లోని పాఠశాలల్లో విద్యార్థులకు ప్రేరణాత్మక కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా లింగంపల్లి సుభాష్ హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ, స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, సానుకూల ఆలోచనలతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, సానుకూల ఆలోచనలను అలవర్చుకుని విద్యాభివృద్ధికి ఎంతో అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసంపై కూడా దృష్టి సారించాలని చెప్పారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి కి బోనాలు



**బోథ్, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)** మండలంలోని పొచ్చర గ్రామంలో మంగళవారం ముదిరాజులు పెద్దమ్మ తల్లికి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం పాడిపంటలతో తులతూగాలని ప్రజలందరూ సుఖ సంతోషాలుగా జీవించాలని అమ్మవారికి బోనాలను సమర్పించి నట్లుగా పేర్కొన్నారు. ప్రజలందరూ ఐకమత్యంతో మెలుగుతూ గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడేలా అమ్మకు నైవేద్య ప్రసాదాలతో పాటుగా మొర పెట్టుకున్నట్లుగా తెలిపారు. తమ గ్రామం పై అమ్మ చల్లని చూపు ఎల్లవేళలా ఉండాలని కోరుకు న్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యమ ముత్యం, ముది రాజ్ పెద్దలు, యువకులు మహిళలు

## జాం గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



**సారంగాపూర్, ఆగస్టు 11: ప్రజాజ్యోతి:** జాం లోని గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మహి ళా ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బోనాలను సమర్పించారు. బోనాల పండుగ విశిష్టతను విద్యార్థుల కు వివరించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపా డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పండుగ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శోభనాసిండే, వైస్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు స్వరూప, రుచితతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండెలపై గర్వంగా.. ప్రతి ఇంటిపై గౌరవంగా.. మన జెండా




**మామడ ఆగస్టు 12 ( ప్రజా జ్యోతి)** మన దేశభక్తిని చాటుదాం. ప్రతి ఇంటిపై మన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేద్దాం లిహర్ ఘర్ తిరంగా జోనల్ కన్వీనర్ రావుల రామనాథ్ గారు గుండెలపై గర్వంగా మన ఇంటిపై గౌరవంగా జాతీయ జెండా ఎగరవేద్దామని హర్ ఘర్ తీరంగా జోనల్ కన్వీనర్ రావుల రాంనాథ్ గారు అన్నారు. మంగళవారం మామడ మండల కేంద్రంలో హర్ ఘర్ తీరంగా యాత్రలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. మన దేశ భక్తిని చాటేలా హర్ ఘర్ తీరంగా కార్యక్రమాన్ని యువత ముందుకు వచ్చి, ప్రతి ఇంటి పై త్రివర్ణ పథకాన్ని ఎగరవేసేలా ప్రజలను చైతన్య పరచాలని విజ్ఞప్తి చేయాలి. పార్టీలకతీతంగా అందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని మన దేశ భక్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రంజిత్ కుమార్, మామడ మండల సర్పంచ్లు మామడ ఉప సర్పంచ్..బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత నోటుబుక్కులు, బ్యాగుల పంపిణీ



**సారంగాపూర్, ఆగస్టు 11:ప్రజా జ్యోతి** సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు పంపిణీ చేసిన ఉచిత నోటుబుక్కులు, బ్యాగులను కళాశాల విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వం అందించిన ఉచిత విద్యా సామగ్రిలో భాగంగా ఒక్కో విద్యార్థికి 12 నోటుబుక్కులు, ఒక బ్యాగును పంపిణీ చేశారు. విద్యార్థులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని కళాశాల అధ్యాపకులు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కందూరి శంకర్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బేల మండలానికి ఇంటిగ్రేటె డ్ కాంప్లెక్స్ భవనం మంజూ రు చేయాలి

**రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరిన ఎమ్మె ల్యే పాయల్ శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 11,( ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ నియోజక వర్గంలోని బేల మండల కేంద్రంలో ప్రజలకు అన్ని ప్రభు త్వ సేవలు ఒకే చోట అందుబాటులోకి వచ్చేలా ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. మంగళవారం హైద రాబాద్ సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. బేల మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖలకు సరైన కార్యాలయ భవనాలు, మౌలిక వసతులు లే కపోవడంతో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం వివిధ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల కు మెరుగైన, వేగవంతమైన ప్రభుత్వ సేవలు అందించేందుకు అన్ని సంబంధిత శాఖలను ఒకే సముదాయంలోకి తీసు కువచ్చే విధంగా ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ భవనం నిర్మాణం ఎంతో అవసర మని తెలిపారు. బేల మండల అభివృద్ధి, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని భవన నిర్మాణానికి అవసర మైన నిధులు మంజూరు చేసి, పనులను త్వరితగతి న చేపట్టేలా చర్యలు తీసుకో వాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## వరుస దొంగ తనాలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్ట్

**కడెం,ఆగస్టు 11(ప్రజా జ్యోతి) :** ఇటీవల కాలంలో కడెం మండల కేంద్రంలో జరుగు తున్న వరుస దొంగతనాల పై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. పోలీసులు వరుస దొంగ తనాలకు పాల్ప డుతు న్న నిందితున్ని ఎట్ల కేలకు అదుపులోకి తీసు కున్నారు. నిర్మల్ జిల్లా కడెం మండలం సారంగాపూర్ గ్రామానికి చెందిన ఓడేటి శ్రీ కాంత్, ఈ వరుస దొంగతనాలకు పాల్పడినట్లు కడెంఎస్సై తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దొంగత నాల కేసుల నిందితుణ్ణి వి చారించగా, ఐదు వరుస దొంగతనాలకు పాల్పడింది తానేనని నిర్ధారణ అయిన వెంటనే, నిందితుడిని అరెస్టు చేసి తదుపరి చట్టపర మైన చర్యల్లో భాగంగా రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.



ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో, రాత్రి వేళ ఇళ్ల లోకి చొరబడి వస్తువులను దొంగలిస్తున్న ట్టు తెలిపారు. ప్రజల భద్ర తకు విఘాతం కలిగించే వ్య క్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ప్రజలు తమ ఇళ్లను కొంత కాలం పాటు ఖాళీగా ఉంచే సమయంలో స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, అదేవిధంగా పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# అటవీ హక్కుల లబ్ధిదారులకు ప్రభుత్వం పూర్తి అండ




అటవీ హక్కుల చట్టం ప్ర యోజనాలు ప్రతి అర్హుడికి అందేలా చర్యలు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 11, (ప్రజా జ్యోతి)** అటవీ హక్కుల పత్రాలు పొందిన గిరిజనులు, ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల సమస్యల పరిష్కారంతో పాటు వారికి ప్రభుత్వ సంక్షే మ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.మం గళవారం ఉట్నూరు లోని కే బీ కాంప్లెక్స్ పీఎంఆర్సీ భవ నంలో దొంగచింత, బీర్సాయిపేట్ గ్రామ పంచాయతీల పరిధిలో "షెడ్యూల్ తెగ లు, ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల (అటవీ హ క్కుల గుర్తింపు) చట్టం-- 2 006 అమలు పై పైలట్ సా మాజిక తనిఖీ ప్రజావేదిక" కార్యక్రమం నిర్వహించారు. సీఏజీ, క్రిస్ప్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరంద్ పాల్గొన్నా రు.కార్యక్రమంలో పలువురు గిరిజన రైతులు తమ సమ స్యలు, సాగులో ఎదురవు తున్న ఇబ్బందులు, ప్రభు త్వ పథకాల అమలుపై తమ అభిప్రాయాలను వెల్ల డించారు. అనంత రం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ హక్కుల పత్రాలు పొందిన రైతులకు పంట రుణాలు, రైతు భరోసా, వ్యవసాయ రాయితీలు, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు వాస్తవంగా అందుతున్నా యా లేదా అనే అంశాలను ఈ సామాజిక తనిఖీ ద్వారా సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యల ను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు.పట్టాదారులు మరణించిన సందర్భాల్లో వారి వారసుల పేర్లకు అటవీ హక్కుల పత్రాలు బదిలీ చేసే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించా మని తెలిపారు. అర్హులైన వారసులు ఐటీడీఏ లేదా సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చే సుకోవా లని సూచించారు.పట్టా ఉన్నా లేకపోయినా అటవీ భూముల్లో సాగుచేస్తున్న అర్హులైన రైతులకు ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువులు, విత్తనాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులు దళారులను ఆశ్రయించ కుండా నేరుగా మార్కెట్‌లో తమ వ్యవ సాయ ఉత్పత్తులను విక్రయించుకునేలా అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.కోర్ ఏరియాలో ఇప్పటికే తవ్విన బోరు బావులను వినియోగంలోకి తీసుకు రావడానికి సోలార్ ప్యానెల్ ల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు కల్పించే విషయంలో అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేస్తామని చెప్పారు.వితంతువులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన లబ్ధిదారులు ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలతో తమ గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద వెంటనే దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ పెన్షన్ పథకాల ప్రయోజనాలు పొం దాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికా రి మంద మకరంద్ మాట్లాడుతూ, అడవుల్లో తరతరాలుగా నివసి స్తున్న గిరిజనులు, ఉద్దేశంతోనే అటవీ హక్కుల గుర్తింపు చట్టం 200 6 అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సాగు హక్కులు, నివాస హక్కులు, సామూహిక అటవీ హక్కులు, అటవీ వనరుల వినియోగ హక్కులు వంటి నాలుగు ప్రధాన హక్కులు లబ్ధిదారులకు కల్పించబడుతున్నాయని వివరించారు. చట్టం అమలు ద్వారా నిర్దేశించిన లక్ష్యాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు నెరవేరుతు న్నాయో స్వతంత్రంగా అంచనా వేయడానికే క్రిస్ప్ సోషల్ ఆడిట్ బృందం ఈ సామాజిక తనిఖీ నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ కలెక్టర్ గంగాధర్, ఉట్నూర్ ఆర్డీఓ మోహన్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఎల్డీఎం ఉత్పల్ కుమార్, ఏపీవోలు వసంత్ రావు, భాస్కర్, కిసాన్ గిరిజనమిత్ర కోఆర్డి నేటర్ హర్ష, అటవీ, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు, క్రిస్ప్ కిసా న్ మిత్ర హెల్ప్‌లైన్ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలి.



**మామడ ఆగస్టు 12( ప్రజా జ్యోతి)** గుండెలపై గర్వంగా, మన ఇంటిపై గౌరవంగా జాతీయ జెండా ఎగరవేయాలని హర్ ఘర్ తిరంగా జోనల్ కన్వీనర్ రావుల రామనాథ్ గారు అన్నారు. మంగళవారం మామడ మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. దేశభక్తిని చాటేలా కార్యక్రమం మన దేశ భక్తిని చాటేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని యువత ముందుకు వచ్చి, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసేలా ప్రజలను చైతన్య పరచాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలకతీతంగా అందరూ ఈ కార్యక్రమంలో పాలుపం చుకొని మన దేశ భక్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ర్యాలీ లో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రంజిత్ కుమార్ సురేందర్, ప్రవీణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## అడక్కుండానే ఆలోచించి పథకాలు అమలు చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఇచ్చోడ, ఆగ ష్టు 11,( ప్రజా జ్యోతి)** అడక్కుండానే ఆలోచించి పథ కాలు అమలు చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నా రు. ఇచ్చోడ మండలంలో 41 మందికి కళ్యాణ లక్ష్మీ--షాదీ ముబా రక్ ఆర్థిక సహాయం చెక్కులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం లబ్ధిదారులకు పంపిణి చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థి క భరోసా కల్పించాలనే గొ ప్ప ఆలోచనతో కళ్యాణ ల క్ష్మీ--షాదీ ముబారక్ పథకా న్ని ప్రారంభించిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేదల సంక్షేమం కోసం దూరదృష్టితో పనిచేసిన గొప్ప నాయకు డని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.ఇచ్చోడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ము ఖ్య అతిథిగా హాజరై, మండ లానికి చెందిన 41 మందిల బ్ధిదారులకు చెక్కుల ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లా డుతూ పేద కుటుం బాల్లో ఆడపిల్ల వివాహం భారంగా మారకూడ దనే ఉద్దేశంతో కే సీఆర్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఎవరు అడగకముందే పేదల అవసరాలను గుర్తించి, వారి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పథకాలను రూపొందించి అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో ప్రారంభమైన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో ఎంతో మార్పు తీసుకొచ్చా యని ఎమ్మెల్యే అన్నారు. ఆడబిడ్డల తల్లిదండ్రులకు వివాహ సమ యంలో ఆర్థిక సహాయం అందిస్తూ వారికి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. పేదల సంక్షేమం కోసం బీ ఆర్ ఎస్ పార్టీ ఎల్ల ప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో త హసీల్దార్, ఎంపిడివో, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం

పాల్గొన్న నిర్మల్,ముధోల్ ఖానాపూర్ నియోజకవర్గాలు

వివిధ కార్యక్రమాలపై సుదీర్ఘ చర్చ జిల్లా అధ్యక్షులు వెడమ బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఆగస్టు 11( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా కేంద్రంలో డిసిసి వెడ్మ బొజ్జు పటేల్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం మంగళవారం జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ హోటల్లో జరిగింది ఇందులో జిల్లాలోని ఖానాపూర్ నిర్మల్,ముధోల్ నియోజకవర్గ ఇంచార్జీలు పి ఎ సి సభ్యులు పాల్గొన్నారు పి ఎ సి సమావేశంలో సర్ పైన బూత్ ఏజెంట్లకు అవగాహన కల్పించడం, ఓట్ల తొలగింపు కుట్ర పైన అప్రమత్తంగా ఉండలని అన్నారు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఏర్పాటుకు కృషి చేస్తాం, క్యాబినెట్ దృష్టికి తీసుకెళ్తాంఅని అన్నారు 45 రోజుల వ్యవధిలో కాంగ్రెస్ పార్టీ పిఎసి సమావేశం నిర్వహించుటకు తీర్మానం తోపాటు జిల్లా అధికారుల తీరుపైన ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లలని తీర్మానించారు పార్టీ పదవుల్లో సామాజిక న్యాయం పాటిస్తూ అన్ని వర్గాల నాయకులకు అవకాశం కల్పించా లని చర్చజరిగింది సామాజికపరంగా పార్టీ పదవుల భర్తీకి మండల అధ్యక్షులు అనుబంధ సంఘాల కమిటీల నిర్మాణంలో సామాజిక న్యాయం చేయాలన్నారు జిల్లా డిసిసి కార్యవర్గ సమావేశంలో నాయకులు తెలిపిన సమస్యలు వాటి పరిష్కారానికి కృషి చేయుటకు పి ఎ సి లో చర్చించి తీర్మానించడం జరిగింది. జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ ఇందిర గాంధీ విగ్రహ ఏర్పాటుకు తెలియని తీసుకోవాలని తీర్మానించారు కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించుటకు తీర్మానం చేయడం జరిగింది. పోడు భూములకు అటవీ శాఖ ద్వారా ఎదురైన సమస్యల పట్ల ఆర్ ఓ ఎఫ్ ఆర్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచెయ్యాలని తీర్మానించారు బూత్ కమిటీలు, మండల కమిటీల్లో ఇంచార్జి నాయకుల సలహా సూచనలను పాటిస్తూ పార్టీ బలోపేతానికి తీర్మానం జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావ్,ముధోల్ నియోజక వర్గం నాయకులు విఠల్ రెడ్డి,మాజీ మంత్రి వేణుగోపాల్ చారి,ఇంద్రకరణ్ రెడ్డి, పీఏసీ సభ్యులు శంకర్ చంద్రే,లైబ్రరీ చైర్మెన్ అర్జుమన్ అలీ,అప్పల గణేష్,ఆనంద్ రావ్ పటేల్ షిండే,పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,అంబటి రాజేశ్వర్, రాజుర సత్యం, తో పాటు తదితరులు పాల్గొన్నారు

## సర్కారు బడిలో బోనాల సంబరాలు



బోథ్, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)మండలంలోని దన్నూరు బి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బోనాల పండుగ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు రావుల శంకర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు పండుగల ప్రత్యేక విశిష్టతలు తెలుస్తాయన్నారు. ముఖ్యంగా బోనాల పండుగ మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. విద్యార్థుల పోతరాజు వేషధారణలు గ్రామస్తులకు ఆకట్టుకుందని తెలిపారు. గ్రామంలోని పుర వీధులగుండా తిరుగుతూ కూడళ్ళ వద్ద నెత్తిన బోనాలతో విద్యార్థుల నృత్యాలు చూసి గ్రామస్తులు హర్ష న్నీ వ్యక్తం చేసినట్లుగా తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలతో విద్యార్థు లలో సృజనాత్మక ఆలోచనలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రాథోడ్ సవిత,యాల్ల స్వప్న, బోనగిరి సారిక,సగ్గం ఉమారాణి,వాజిద్, గంగమ్మ,ఆండమ్మ,నారి శ్యామల తదితరులున్నారు

## నిత్యం మద్యం తాగి బడికి వస్తున్న పంతులు

**ఈ తాగు బోతు పంతులు మాకు వద్దు**

**మండల విద్యాధికారికి గ్రామస్తుల వినతి**



సిరికొండ, ఆగస్టు 11, (ప్రజా జ్యోతి )సిరికొండ మండలం పోచం పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న లచ్చింపూర్ (కే) గ్రామంలో టి డబ్ల్యు పి ఎస్ పాఠశాల ఉంది. ఈ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు సి ఆర్ టి అమూల్ పాఠశాలకు తరుచూ గైర్హాజరు అవుతూ నిత్యం మద్యం మత్తులో ఉంటున్నారని, పాఠ శాలలో సి ఆర్ టిగా విధులు నిర్వహిస్తున్న కె. అమూల్ సక్రమంగా పాఠశాలకు హాజరు కావడం లేదని, తమ విధులకు హాజరైన రోజు మద్యం సేవించి వస్తున్నారని, పిల్లల తల్లిదండ్రులు తె లిపారు. ఉపాధ్యాయుడిని పా ఠశాలకు ఎందుకు గైర్హా జరు అవుతున్నారని అడి గితే మీరు ఎవరు నన్ను అడగడానికి, నా ఇష్టం వచ్చి నపుడు వస్తా ఇష్టం వచ్చిన పుడు వెళ్తా అని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నాడని, అతను మద్యంత్రాగి పాఠ శాలకు రావడం వల్ల భయ పడి పిల్లలు కూడా ఎవరు పాఠశాలకు హాజరు కావడం లేదని గ్రామస్తులు తెలిపా రు. నేటి బాలలను బావి బా రత పౌరులుగా తీర్చి దిద్దా ల్సిన ఉపాధ్యాయుడు ని త్యం మద్యం సేవించి పాఠ శాలకు వస్తున్నా అధికారులు ఎవరు కూడా పట్టించు కోలేక పోతున్నారని అన్నా రు. పాఠశాలలో వారి స్థా నంలో ఉపాధ్యాయు డిని నియమించాలని గ్రామస్తు లు కోరారు. ఈ మేరకు మండల విద్యాదికారికి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్ల విజయ్ కుమార్, గడ్డం వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సంఘటన్ సృజన్ తో కాంగ్రెస్ ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి

**కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వడమే లక్ష్యం: సుగుణక్క**

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: శ్యామనాయక్**



కెరమెరి ఆగస్టు 11 ప్రజా జ్యోతి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేసేందుకు చేపట్టిన సంఘటన్ సృజన్ అభియాన్ ఎంతో కీలకమని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. కెరమెరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు మొహ్మద్ సుజాయిత్ ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సుగుణక్క, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామనాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. పార్టీని గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు బలోపేతం చేయడమే ఈ అభియాన్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించా రు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలను వివరించాలని పిలుపునిచ్చారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామనాయక్ మాట్లాడుతూ.. మండల, గ్రామ, బూత్ స్థాయిల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే పార్టీ మరింత బలమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో కెరమెరి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్ఠం చేసేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో ఇందిరా ఫిలోసిప్ జిల్లా ఇంచార్జ్ కొవ.ఇందిరా, డీసీ సెక్రటరీ రాథోడ్ శంకర్, ఆత

# పెద్దపల్లి పార్లమెంట్‌లో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలి



కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి. కుమారస్వామికి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ విజ్ఞప్తి

**మంచిర్యాల, 11,ఆగస్టు ( ప్రజాజ్యోతి):** పెద్దపల్లి పార్లమెంట్ నియో జకవర్గంలో ప్రధానమంత్రి నైపుణ్య శిక్షణ ఆధునిక పారిశ్రామిక శిక్షణా సంస్థల సముదాయం ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామిని కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి పెద్దపల్లి ప్రాంతానికి ఈ నైపుణ్య శిక్షణా సముదా యం అవసరాన్ని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ప్రధానమంత్రి నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో అగ్రగామిగా ఉన్నందున, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఒక నైపుణ్య శిక్షణా సంస్థల సముదాయాన్ని జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారా ఏర్పా టు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పారిశ్రామిక, బొగ్గు, ఖనిజ ప్రాంతంగా ఉన్నందున స్థానిక యువత కు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించా ల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. ముఖ్యంగా గనుల తవ్వకం, లోహ పరిశ్రమలు, ఇంజినీరింగ్, విద్యుత్, యాంత్రిక రంగాలకు అనుగుణంగా పారి శ్రామిక శిక్షణా సంస్థల్లో ప్రత్యేక కోర్సులను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. ఈ శిక్షణా సముదాయం ఏర్పాటుతో స్థానిక యువతకు పరిశ్రమల పనితీరుపై ప్రత్యక్ష అవగాహన కలగడంతో పాటు పరిశ్రమల్లో శిక్షణ, శిష్యరికం, ఉద్యోగంలోనే శిక్షణ, ఉద్యోగ నియామకాలకు సంబంధించిన అవకాశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నియోజక వర్గంలోని ఒక ప్రభు త్వ పారిశ్రామిక శిక్షణా సంస్థను ప్రధాన కేంద్రంగా, ఇతర ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలను అనుబంధ కేంద్రాలుగా గుర్తించి సముదాయ విధానంలో అభివృద్ధి చేయాలని కోరారు. దీని ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయడంతో పాటు స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని వివరించారు. ఈ నైపుణ్య శిక్షణా సంస్థల సముదాయం ఏర్పాటుకు జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థతో పాటు సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాల మధ్య సమన్వయం చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామిని మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ కోరారు. వారి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. పెద్దపల్లి ప్రాంత యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ, శిష్యరికం, ఉపాధి అవకాశాలను పెంచేందుకు ఈ నైపుణ్య శిక్షణా సంస్థల సముదాయం కీలకంగా నిలుస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి అండగా దుర్గం ప్రశాంత్

రూ.40 వేల విలువైన సెంట్రింగ్ సామగ్రి అందజేత..

ఘనంగా సన్మానం



**ఆసిఫాబాద్ , ఆగస్టు 11 (ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీలో నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి బీజేపీ జిల్లా యువనాయకుడు దుర్గం ప్రశాంత్ అండగా నిలిచారు. ఆలయ నిర్మాణం కోసం రూ.40 వేల విలువైన సెంట్రింగ్ సామగ్రిని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, కాలనీవాసులు దుర్గం ప్రశాంత్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణానికి ఆయన అందించిన సహకారం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా దుర్గం ప్రశాంత్ మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధితో పాటు ధార్మిక కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## రసాయనాలకు చెక్.. ప్రకృతి సాగుకు జై!



**కెరమెరి, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి** రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై దృష్టి సారించాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం పరిశోధన శాస్త్రవేత్త మధు సూచించారు. మంగళవారం మండలంలోని సాకడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న రైతుల వ్యవసాయ క్షేత్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమిలో సారం పెరగడంతోపాటు పంట దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. సాగు ఖర్చులు తగ్గడంతో రైతులకు ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. ఆవు మూత్రం, పేడ తదితర సహజ పదార్థాలతో జీవామృతం, ద్రవామృతం, కషాయాలను తయారు చేసే విధానాలను రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి ఆరోగ్యకరమైన పంటలను సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు





ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 11, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మె రుగైన వైద్య సేవలు అందు బాటులో ఉన్నాయని, ప్రజ లు వీటిని సద్వినియో గం చేసుకోవాలని ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథో డ్ అన్నారు. మంగళవారం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అధునాతన వైద్య చికిత్సలు, శస్త్రచికిత్సలు విజయ వంతంగా నిర్వహించడం జరుగుతుందని, జిల్లా ప్రజలు అత్యవసర చికిత్సల కోసం హైదరాబాద్, నాగ్ పూర్ తదితర ప్రాంతాలకు వెళ్ల వలసిన అవసరం లేదని అన్నారు. శస్త్ర చికిత్సలకు ఉపయోగపడే సామాగ్రి తో పాటు వైద్యులు కూడా అందుబాటులో ఉన్నారని ఆయన పేర్కొ న్నారు. అన్ని వ్యాధులకు సంబంధించిన వైద్యులు అందుబాటులోకి వచ్చారని ఆయన పేర్కొ న్నారు. ఆదిలాబాద్ రిమ్స్‌లో అందిస్తున్న సేవలకుగాను తెలంగాణలో 4వ ర్యాంక్ సాధించిందని,యావత్ భారత దేశంలో 133 వ ర్యాంకు పొందడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మరింత బాధ్యత పెరిగిందని ముమ్ముందు మరింత మెరు గైన వైద్య సేవలు అందిస్తా మని ఆయన అన్నారు. కో ట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన సూపర్ స్పెషా లిటీ ఆసుపత్రిని ప్రజలు స ద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ ఆసుప త్రిలో వైద్య చికిత్సలకు, అన్ని సౌకర్యాలు, వసతులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గుండె పోటు కు సంబంధించిన వై ద్య చికిత్సలు, శస్త్ర చికిత్సలను కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గత ఏడాది 2 వేల మందికి చికిత్సలు నిర్వహించగా ఈ ఏడాది మూడు వేలకు పైగా బాధితులకు చికిత్సలు అం దించడం జరిగిందని ఆయ న పేర్కొన్నారు. శస్త్ర చికి త్సలకు కూడా అధిక ప్రాధా న్యతనిస్తున్నట్లు ఆయన పే ర్కొన్నారు.

# హర్ ఘర్ తిరంగా.. జెండా

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో జాతీయ జెండాల పంపిణీ

**కెరమెరి, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి** ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని బీజేపీ నాయకులు పిలుపుని చ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళ వారం కెరమెరి మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఆగస్టు 10 నుంచి 15 వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజలు తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని సూచించారు. అలాగే జాతీయ జెండాతో సెల్ఫీ తీసుకుని హర్ ఘర్ తిరంగా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని కోరారు. మండల అధ్యక్షుడు సేడ్మాకి తుకారాం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ రంగు శ్రీకాంత్, సహ కన్వీనర్ రాథోడ్



ఆత్మారాం నాయక్ జాతీయ జెండాలను పంపిణీ చేశారు. బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు, సీనియర్ నాయకుడు వేణుగోపాల్, బీజేవైఎం మండల అధ్యక్షుడు అలుగొట్టు నవీన్‌కుమార్, వినోద్, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నోడల్ పర్సన్ లతో సమీక్ష

**మహబూబాబాద్ :** కుష్టు వ్యాధి నివారణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నోడల్ పర్సన్ లతో సమీక్ష సమావేశం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ కుష్టు వ్యాధి రహిత మహబూబాబాద్ జిల్లాను ముందంజలో ఉంచాలని, జిల్లాలో గల కుష్టి వ్యాధిగ్రస్తులకు79 మందికి చికిత్స మరియు మందులు అందించడం జరుగుతుంది. కుష్టు వ్యాధి లక్షణాలు మొద్దు బారిన మచ్చ రాగి రంగులో ఉంటాయని, స్పర్శ లేకుండా ఉంటుందని, మచ్చ పైన వెంట్రుకలు రావడం, మచ్చ పైన చెమట రాకుండా ఉండడం, పొడిబారిన మచ్చ శరీరంపై ఈ లక్షణాలు గల మచ్చలు ఉన్నట్లయితే అనుమానితులుగా భావించి దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి పరీక్ష కొరకై పంపించవలసిందిగా అవగాహన కల్పిస్తూ, ఉచితంగా మందులు

## సొంత ఖర్చులతో జిల్లా లైబ్రరీకి 30 వేల పుస్తకాలు వితరణ చేసిన చైర్మన్

భావితరాల విజ్ఞానం కోసం పుస్తకాన్ని మించిన సాధనం లేదు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి, జిల్లా గ్రంథాలయ పాఠకులు పోటీ పరీక్షల సంబంధించిన పుస్తకాలు పాఠకుల సౌకర్యార్థం కోసం ప్రతి చదువరికి పుస్తకం ఉండాలని తలంపుతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి తన సొంత ఖర్చులతో 30 వేల రూపాయల కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సంబంధించిన గ్రూప్ వన్, గ్రూప్ టు ,ఎస్సై , కానిస్టేబుల్స్ ,బ్యాంకు, జూనియర్ లైన్ మెన్, అట్లాస్ ఇండియన్ పాలిటి, తెలంగాణ చరిత్ర ,భారత చరిత్ర , ఇంకా అనేక పుస్తకాలు, జిల్లా కేంద్ర గ్రంథాలయానికి వితరణ చేశారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మనకు తెలియని ప్రపంచాన్ని మనకు చూపించి మన నడవడిక